



ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

# ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా

సోమవారం 25-05-2026 పేజీలు : 7




## టీపిసిసి అధ్యక్షులు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

అలంపూర్ మే 24 (విజన్ ఆంధ్ర)హైదరాబాదులోని తన నివాసం లో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్. ఏ. సంపత్ కుమార్ ఆదివారం ఉదయం టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బోకేని అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కర్నూలులో ఆరోగ్య భరోసా కల్పించాలి

- ఎమ్మెల్యేకు విన్నవించిన నియోజకవర్గ ప్రజలు



అలంపూర్ మే 24 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గానికి కర్నూలు నగరానికి అత్యంత సమీపంలో ఉండటంతో, నియోజకవర్గంలోని పేద ప్రజలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు వైద్యం కోసం కర్నూలుపైనే ఆధారపడు తున్నారని,అయితే తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఆరోగ్య కార్డులు ప్రస్తుతం అక్కడ చెల్లుబాటు కాకపోవడంతో రోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణ ప్రభుత్వం నుండి ప్రత్యేక ఉ త్తర్వులు జారీ చేయించి, సరిహద్దు ప్రాంత వాసులైన తమకు కర్నూ లులో ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ యుడు ని కోరారు.ప్రజల విజ్ఞప్తిపై శాసనసభ్యులు విజయుడు సాను కూలంగా స్పందిస్తూ ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో తనకు పూర్తి అవగాహన ఉందని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు,

## అర్హతలేనివారికి కాంట్రాక్టులకు ఇచ్చి ... రైతులను ఆగం చేస్తి

- వనపర్తి మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మాజీ మంత్రి








వనపర్తి మే 24 (విజన్ ఆంధ్ర బ్యూరో): ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతుల అగచాట్లు, హరిగోస.పడుతున్నారని,అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలనీ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.అయన మీడియా సమావేశంలో మాట్లాడారు.వనపర్తి మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి,రైతులతొ మాట్లాడారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పట్ల నిప్పులు చెరిగారు.నెలల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్న చిత్తశుద్ధిలేని ప్రభుత్వం,అధికారుల పర్యవేక్షణ లోపంతో రైతులు అష్టకష్టాలుపడుతున్నారని ఆరోపించారు.పడి పండించిన ధాన్యం నీటి పాలుఅవుతుంటే రైతులు కన్నీటిపర్యంతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతలేని ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలకు కాంటాక్టులు ఇవ్వడం వల్ల రైతులకు దుస్థితి దాపురించిందని నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతుకలపై కేసులు పెట్టడం చేతనైతది కానీ శ్రీధర్ రెడ్డి హత్య జరిగి రెండేండ్లు అయిన నేటికి హంతకులను పట్టుకోకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలతో కుప్పలు, కుప్పలుగా ధాన్యం తడిసిపోయిందనీ,రైతులు తమ ఆగ్రహ జ్వాలలు ,నిరసన తెలిపారన్నారు. వరి, మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్ల,ప్రభుత్వ నిర్లక్ష్యంతో

## వారం రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



వనపర్తి మే 24 విజన్ ఆంధ్ర బ్యూరో):వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఆదివారం ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసారి అనసూయ, సహా ఇతర సహచర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లు, అధికారులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ





సునీతా రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ, రాబోయే పది రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాలకు వచ్చి ఇంకా కొనుగోలు చేయని ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని వారికి భరోసా కల్పించాలని, కలిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి బాయిల్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది తెలంగాణలో ప్రక్రియ కొనసాగుతుంది అని తెలిపారు. ఈ ఒక ఏడాదిలోనే వరి ధాన్యం కొనుగోళ్ల కు సంబంధించి రైతుల ఖాతాల్లో 45 వేల కోట్ల రూపాయలను జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని

2 పేజీలో...

## అడవిలో ఎలుగుబంటి దాడి
## చెంచు మహిళకు తీవ్ర గాయాలు

- సరిహద్దు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఫ్‌డీఓ చంద్రశేఖర్ ఆదేశం





2 పేజీలో...

1 పేజీ తరువాయి

# అడవిలో ఎలుగుబంటి దాడి చెంచు మహిళకు తీవ్ర గాయాలు

బల్మూర్, మే 24 (విజన్ ఆంధ్ర) బల్మూర్ మండల పరిధిలో ఆదివారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నల్లమల అటవీ ప్రాంతంలో మేకల కాపలాకు వెళ్లిన ఒక చెంచు మహిళపై ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది.స్థానికులు మరియు అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. చెంచుగూడెం గ్రామానికి చెందిన నిమ్మల సాలమ్మ (భర్త నిమ్మల రాములు) రోజువారీలాగే ఆదివారం మధ్యాహ్నం కొండనాగుల ఈస్ట్ బీట్ పరిధిలోని 'పవన కుంట' అటవీ ప్రాంతానికి మేకల కాపలా కోసం వెళ్లారు. అదే సమయంలో తన పిల్లలతో కలిసి సంచరిస్తున్న ఒక ఎలుగుబంటి ఒక్కసారిగా సాలమ్మపై విరుచుకుపడింది. ఈ అకస్మాత్తు దాడిలో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మల్లేశం, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రాజు, మీనాక్షిలు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన మహిళను దట్టమైన అడవి నుంచి సురక్షితంగా బయటకు తీసుకువచ్చి, చికిత్స నిమిత్తం అచ్చంపేటలోని మహదేవ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు అత్యవసర చికిత్స అందుతోందని, ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు స్పష్టం చేశారు. బాధితురాలికి తక్షణ సహాయం కింద అటవీశాఖ తరఫున రూ. 5,000/-ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ ఘటనపై అచ్చంపేట ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ (ఖీణూ) చంద్ర శేఖర్ స్పందిస్తూ అడవి సరిహద్దు గ్రామాల ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం అటవీ ప్రాంతంలో ఎలుగుబంట్లు, పులులు, చిరుతల సంచారం ఎక్కువగా ఉంది. కాబట్టి అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప ప్రజలు అడవిలోకి వెళ్లకూడదు. ముఖ్యంగా పశువులు, మేకల పెంపకందారులు, కట్టెల సేకరణకు వెళ్లేవారు ఒంటరిగా వెళ్లకుండా సమూహాలుగా వెళ్లాలి. వన్యప్రాణులు కనిపిస్తే తక్షణమే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలి.ఈ ప్రమాదంతో చెంచుగూడెం మరియు పరిసర గ్రామాల్లో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. అధికారులు నిరంతరం నిఘా ఉంచి వన్యప్రాణుల నుంచి గ్రామస్థులను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు

# వనపర్తి జిల్లాలో విద్యుత్ లేక చీకట్లో గ్రామాలు

## - పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

వనపర్తి మే 24 (విజన్ ఆంధ్ర బ్యూరో):వనపర్తి జిల్లాలో విద్యుత్ సమస్యలు రోజురోజుకు ఉత్పన్నం అవుతున్నాయి. చిన్న గాలి ఇచ్చిన చిన్న వర్షం వచ్చినా విద్యుత్ అంతరాయం తీవ్రంగా ఏర్పడుతుంది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో త్రాగునీటి సాగునీటి కోసం ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సమస్య పైన దృష్టి పెట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యుత్ సమస్యలు నెలకొంటున్నాయని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ విద్యుత్ శాఖ అధికారికి ఫోన్ చేసిన ఫోన్లు స్విచ్ ఆఫ్ వస్తున్నాయని గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. విద్యుత్ సమస్యను పట్టించుకునే నాయకులే కరువయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడిన విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం సూచనీయమని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను పట్టించుకునే నాయకుడే కరువయ్యాడని, గ్రామాల పరిస్థితి దయనీయమంగా తయారైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి కరెంటు సరఫరా చేయాలని గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

1 పేజీ తరువాయి

# వారం రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి

రైతుల సంక్షేమం అని తెలిపారు. ఈ పది రోజులు అందరూ కలెక్టర్లు వరి ధాన్యం కొనుగోళ్ల పైనే దృష్టి పెట్టి సజావుగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిల్లర్లు తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అవసరమైన చోట స్థానిక హమాలీలను నియమించు కోవాలన్నారు. రవాణా సమస్య లేకుండా చూడాలన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మొక్కజొన్న, జొన్న ఇతర పంటలను రైతులు తెలంగాణలోకి తరలించకుండా సరిహద్దు జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

**"ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" మహిళా వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలి: మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

"ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా, మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ అన్ని కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అవ్వాలని అన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. నిర్దేశించిన గడువులోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. రోజువారీగా నిర్దేశిత కొనుగోలు లక్ష్యాలు పూర్తి చేయాలని పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. లారీల విషయంలో ఎటువంటి సమస్య తలెత్తడానికి వీలులేదని, రవాణా శాఖ అధికారులు చొరవ తీసుకొని ఖాళీగా ఉన్న లారీలు డీసీఎంలు ట్రాక్టర్లను ధాన్యం తరలించడానికి మళ్ళించాలని ఆదేశించారు. అదేవిధంగా ధాన్యం అన్లోడ్ చేయడానికి గోడౌన్ లలో అవకాశం ఉన్న వాటిని వెంటనే అందుబాటులోకి తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా, మహిళా వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 'మహిళా ఉన్నతి, తెలంగాణ ప్రగతి' అనే నినాదంతో మహిళా అభివృద్ధి కొరకు పాటుపడుతుందని అన్నారు. ఈనెల 25 (రేపటి) నుంచి, 30 వ తేదీ వరకు మహిళా వారోత్సవాలు ప్రణాళిక ప్రకారం ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజు అన్ని కార్యక్రమాలను మహిళలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలని తెలిపారు. నిర్దేశించిన విధంగా ప్రతిరోజు రోజువారి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఆర్డిఓ ఉమాదేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలి

## - పిడిఎస్ యు. జిల్లా అధ్యక్షుడు హరీష్

అయిజ మే 24( విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉద్యోగులతో పిడిఎస్ యు. జిల్లా అధ్యక్షుడు హరీష్ సంతకాల సేకరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తు అడ్మిషన్ల పేర్లతో చలమనీ అవుతున్న ప్రైవేట్ పాఠశాలలు సరైనటువంటి వసతులు లేకుండా నడుపుతున్న వైనం అందరికీ ఉచిత నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు వతాస్తు పలుకుతున్నారు. నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రైవేట్ స్కూల్లో యజమాన్యులు నమ్మబలికి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేల రూపాయలు లక్షలకు లక్షలు ఫీజులు వసూలు



చేస్తున్నారు.సరైనటువంటి వసతులు లేనటువంటి, పర్మిషన్ లేని విద్య సమస్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

1 పేజీ తరువాయి

# అర్హతలేనివారికి కాంట్రాక్టులకు ఇచ్చి ... రైతులను ఆగం చేస్ని

తడిసిపోయిందనీ, యూరియా కోసం రోజులు తరబడి క్యూలైన్లలో రైతులు వేచి చూసారన్నారు.సి.ఎం. మొత్తం ధాన్యం కొనుగోలు చేశామని బాధ్యతారహితంగా ప్రకటనలు చేశారన్నారు.రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు పండించి అమ్ముకోలేని దుస్థితిలో వున్నారని అన్నారు.కె.సి.ఆర్ హయాములో ప్రతి గింజా కొన్నాం,కె.సి.ఆర్ తడిసిన ధాన్యాన్ని ప్రతి గింజా కొని రైతులను ఆదుకున్నారన్నారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి, అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల పరిస్థితి ఏర్పడిందాన్నారు.5లక్షల 42వేల హెక్టార్లలో ధాన్యం పండిందనీ,లారీలు,ట్రక్కులు లేని వారికి ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీ ఇచ్చారు.ట్రాన్స్పోర్ట్ టెండర్లలో లోపం జరిగిందన్నారు.సివిల్ సప్లైస్ అధికారికి స్టీఫెన్ రవీంద్ర గారికి నా డిమాండ్,అర్హతలేని ట్రెస్పోర్ట్ ఏజెన్సీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.ఒకటే ఏజెన్సీ పలుచోట్ల అవకాశం ఇచ్చారన్నారు. పక్షపాత ధోరణితో కేసులు అయిన మిల్లర్లకు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు ఇచ్చారు.ఒక మిల్లర్ మంత్రి కుమారునికి రేంజ్ రోవర్ కార్ బహుమతిగా ఇచ్చారనీ, అందు కోసమే అయనకు అనుమతి ఇచ్చారని ఆరోపించారు.విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.మంత్రి,ఎం.ఎల్.ఏలు తమ అనుచరులకు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు ఇచ్చారనీ,జిల్లాలో 57మిల్లులో పంచనామా చేసి కేవలం 34 మిల్లుల యాజమాన్యాలపై చర్యలు తీసుకున్నాన్నారు. మిల్లులు అధికార పార్టీకి చెందిన వారిపై చర్యలు తీసుకోలేదు.కానీ,పక్షపాత ధోరణితో తమ అనుంగు మిల్లర్ల కు కేసులు ఉన్నా ధాన్యం కేటాయించారు.,మిల్లర్ల సంఘం అధ్యక్షులుపై కేసులు ఉన్నా ధాన్యం కేటాయించారన్నారు. సోలీపూర్ కు సంబంధించిన మిల్లర్ వల్ల ప్రభుత్వానికి ఆదాయం గండి అయిన ధాన్యం కేటాయింపు చేశారన్నారు.ట్రెస్పోర్ట్ ఏజెన్సీలపై విచారణ చేపట్టి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కోటి నలభై లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మార్కెట్ కు వస్తుందనీ, 45లక్షల మక్కజొన్న మార్కెట్ కు వచ్చిందన్నారు.రైతులను గాలికి వదిలేసిన చరిత్ర రేవంత్ రెడ్డిదన్నారు.అక్రమార్కులకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు.90శాతం పాడి ఆరు పెద్ద మిల్లులకు పోతుంది విచారణ చేయాలనీ డిమాండ్ చేశారు.రైతులతో తరుగు,తాళ్లు తీసివేయడం ముమ్మాటికి ప్రశ్నిస్తామన్నారు. మిల్లర్లతో ప్రైవేటు సంభాషణలు చేయడంలో మంత్రి, ఏం.ఎల్. ఏల ఔచిత్యం ఏమిటి నీ ప్రశ్నిచ్చారు.ప్రశ్నించే గొంతుకలను పోలీసులను అడ్డం పెట్టుకొని ఆపలేరనీ, శ్రీధర్ రెడ్డి హత్య జరిగి రెండేండ్లు అయింది నేటికి హంతకులను పట్టుకోలేదన్నారు.ఇది ముఖ్యమంత్రి వైఫల్యం కదా అన్నారు.వెంటనే శ్రీధర్ రెడ్డి హంతకులను పట్టుకోవాలనీ డిమాండ్ చేశారు.రైతుల అగచాట్లు,హరిగోసను గమనించి ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మార్కెట్ మాజీ చైర్మన్లు లక్ష్మారెడ్డి,పలుస.రమేష్ గౌడ్,మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,మాజీ వైస్ చైర్మన్ కర్రెస్వామి,మండల పార్టీ మాజీ అధ్యక్షులు మాణిక్యం,వనం.రాములు,జోహెబ్ హుస్సేన్,మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము,సయ్యద్. జెమిల్, బాగ్యరాజ్ తదితరులు ఉన్నారు.

## సురవరం.ప్రతాప్ రెడ్డి జయంతి ఉత్సవాల ఆహ్వానపత్రిక ఆవిష్కరణ

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి మే 24 (విజన్ ఆంధ్ర బ్యూరో):వనపర్తి మొట్టమొదటి ఎం.ఎల్.ఏ సురవరం.ప్రతాప్ రెడ్డి 130 జయంతి ఉత్సవాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా,వైభవంగా నిర్వహిస్తున్నామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.అయన స్వగృహంలో సూరవరం జయంతి ఆహ్వాన పత్రిక ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. సురవరం జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకమని అదొక చరిత్ర ని భావితరాలు  తెలంగాణ వైతాళికుడు బహుముఖ ప్రజ్ఞా శాలి జీవిత విశేషాలు తెలుసుకోవలసిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.విద్యావేత్తలు,సాహితీవేత్తలు,మేధావులు,ప్రజా సంఘాలు ,వివిధ పార్టీల శ్రేణులు,కవులు,కళాకారులు,సామాజిక విశ్లేషకులు ప్రత్యేకంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమములో డాక్టర్.వీరయ్య,శంకర్ గౌడ్, తిరుమలేశ్,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జయ రాములు వర్ధంతి వేడుకలు



వనపర్తి మే 24 (విజన్ ఆంధ్ర బ్యూరో) వనపర్తి మాజీ ఎమ్మెల్యే జయరాములు వర్ధంతి సందర్భంగా శ్రీనివాసపురం లో అయన సమాధి వద్ద అఖిలపక్ష ఐక్యవేదిక, టిడిపి, డీ.ఎస్.పి, బి.ఎస్.పి, కాంగ్రెస్, బి ఆర్ ఎస్ , ప్రజా సంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.  ఐక్యవేదిక అధ్యక్షుడు  సతీష్ యాదవ్ మాట్లాడుతూ అప్పట్లో చిన్నగా ఉన్న వనపర్తి నియోజకవర్గాన్ని నీతివంతంగా అభివృద్ధి చేసిన నాయకుడు జయరాములు ఆని వనపర్తికి పాలకేంద్రం, కోర్టు, బస్టాండు సాధించిన వ్యక్తి జయరాములు అన్నారు. వనపర్తికి డిగ్రీ కళాశాల స్థాపించి విద్యాపర్తి చేసిన వ్యక్తిగా రికార్డ్ సాధించాడని కొనియాడారు. గాయకుడు రాజా రామ్ ప్రకాష్ బృందం పాటలు పాడి అలరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, రాష్ట్ర కార్యదర్శి రాము యాదవ్, డీఎస్పీ అధ్యక్షుడు రామకృష్ణ మహారాజ్, టిడిపి నాయకులు ఆవుల శీను, చిన్నయ్యా యాదవ్, సాహితీ కళావేదిక అధ్యక్షుడు శంకర్ గౌడ్, కిరణ్ కుమార్ధ్ మైబూస్, గంధం నాగరాజు, దేవన్న నాయుడు తదితరులు జయ రాములు జీవితం పై వివరించారు.ఈ కార్యక్రమంలో జయ రాములు గారి కుటుంబ సభ్యులు, వనపర్తి నియోజకవర్గం బీసీ నాయకులు చీర్ల చందర్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, కాంగ్రెస్ నాయకులు బొంబాయి బాలకొండయ్య, సమద్, వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ అధ్యక్షులు కాగితాల లక్ష్మయ్య,  యాదవ ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి గురు రాజ్ యాదవ్, విజేత రాములు, గంధం బాలరాజు, జూ.వ్ మురళి , శివకుమార్, నాగరాజు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.


## హిందూ సంస్కృతి సాంప్రదాయాన్ని పరిరక్షించాలి

- ఆధ్యాత్మికవేత శ్రీ రాధా మనోహార్ దాస్ స్వామీజీ
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



చారకొండ,మే 24(విజన్ ఆంధ్ర)హిందూవుల సంస్కృతి సాంప్రదాయ పరిరక్షణకు కృషి చేయాలని ఆధ్యాత్మికవేత  శ్రీరాధా మనోహార్ దాస్ స్వామిజీ,అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు  అన్నారు.ఆదివారం చారకొండ మండల కేంద్రంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ  దేశం, ధర్మం, సంస్కృతి సంప్రదాయలను పరిరక్షించేందుకు స్వయం సేవకులు సైనికులుగా పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావంతో మెలగాలన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దుర్గాప్రసాద్,సోలంకి శ్రీనివాస్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రవినాయక్,బిజెపి మండల అధ్యక్షుడు కృష్ణ,నాయకులు శ్రీకాంత్,లక్ష్మణశర్మ,ప్రశాంతశర్మ, వేణుగోపాలశర్మ తదితరులు పాల్గొన్నారు.

## సింజెంటకంపెనీ విత్తనాలతో అధిక దిగుబడులు



కొల్లాపూర్ మే 24 : (విజన్ ఆంధ్ర) రైతులు సింజెంట కంపెనీ మొక్కజొన్న విత్తనాలు వాడడం వల్ల 2025 వ సంవత్సరంలో వర్షాకాలం పంట 2026 లో యాసంగి పంట సాగు చేసిన రైతులకు మంచి దిగుబడులు వచ్చాయని కంపెనీ ఎండిఓ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఆయన జటప్రోలు గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కంపెనీ విత్తనాలపై ఆయన మాట్లాడారు, కంపెనీ విత్తనాలు వాడడం వల్ల ఒక ఎకరాకి 30 క్వింటాల నుంచి 45 కుంటాల వరకు దిగుబడి వచ్చాయని ఆ కారణంగా రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఆయన జటప్రోలు రైతులతో ఆనందాన్ని పంచుకున్నారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం సింజెంట మొక్కజొన్న విత్తనాలను చుట్టుపక్కల గ్రామా రైతులు వ్యవసాయానికి వాడాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జటప్రోలు గ్రామ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

## తడిసిన ప్రతి గింజ కొనేదాకా పోరాటం: సిపిఐ



పెద్దమందడి మే 24 (విజన్ ఆంధ్ర ):వనపర్తి జిల్లా కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిచేందుకు అధికారులే బాధ్యులని, తడిసిన ప్రతి గింజ కొనేదాకా రైతుల పక్షాన పోరాడుతామని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ హెచ్చరించారు. ఆదివారం వనపర్తి మండలం చిట్యాల మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఇబ్బందులను తెలుసుకున్నారు. మాట్లాడుతూ.. మార్కెట్లో 35 వేల బస్తాల ధాన్యం కాంటా వేసి లారీలు రాక నిల్వ ఉ ంచారన్నారు. సుమారు 6000 బస్తాల ధాన్యం ఇంకా తూకం వేయాల్సి ఉందన్నారు. రాత్రి వర్షానికి వేల సంఖ్యలో ధాన్యం బస్తాలు తడిసాయని, కాంటావెయ్యని సుమారు 6000 బస్తాల ధాన్యం రాశుల కిందకు నీళ్లు వచ్చి తడిసి పాడయ్యారు. 15 రోజుల క్రితమే 35,000 బస్తాలను తూకం వేసినా తరలించడంలో అధికారుల జాప్యం వల్లే రాత్రి వానకు వడ్లు తడిచాయని అందుకు పూర్తిగా అధికారులే బాధ్యులన్నారు. తడిసిన ధాన్యం ప్రతి గింజ తరుగు లేకుండా కొనాల్సిందేనని, తరలింపులో అధికారుల రైతులకు నష్టం చేస్తామంటే సహించేది లేదన్నారు. మార్కెట్ యార్డు మైదానం పలుచోట్ల పల్లంగా ఉందని వర్షం వచ్చిన ప్రతిసారి నీరు నిలుస్తుంది అన్నారు. పల్లంలో ఉన్న సంచులే అధికంగా రాత్రి వర్షానికి తడి సాయి అన్నారు. మార్కెట్ యార్డ్ మైదానం సమాంతరం చేయాలని గత సంవత్సరం కూడా కోరామని అయినా అధికారులు పట్టించుకోలేదన్నారు. చిట్యాల మార్కెట్ యార్డులో ఒకే చోట ఐదు కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని వీటిని పిఎసిఎస్ ఐకెపి మెప్మా నిర్వహిస్తున్నాయన్నారు. కేంద్రాలకు స్థలాలు వేరువేరుగా లేకపోవడంతో ఒకేచోట రైతులు ఒకే చోట ధాన్యం పోస్తున్నారని, ధాన్యం కొనమంటే ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టుకుంటూ రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతుల సీనియార్టీ పాటించాలన్నారు.మార్కెట్కు ధాన్యంతెచ్చిన రైతుల సీనియార్టీ జాబితాను సిద్ధం చేసి, సీనియార్టీ ప్రకారం ధాన్యం కాంటా వేయాలనిడిమాండ్ చేశారు. హమాలీలు నిర్వాహకులు తమకు ఇష్టమైన వారి ధాన్యం ఆలస్యంగా తెచ్చిన ముందుగా కాంటా వేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయన్నారు. హమాలీల కొరత కూడా ఉ ండటం కూడా కారణమన్నారు  చీమనగుంటపల్లి తాండ రైతుల ధాన్యం ఈనెల మూడవ తేదీన 14% తేమ వచ్చిన ఇంతవరకు కాంటావెయ్యలేదని. వారం రోజు తెచ్చిన వారి ధాన్యం కాంటా వేశారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు అన్నారు. మార్కెట్ యార్డులో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల వసతి లేదన్నారు. మరుగుదొడ్లున్న నీళ్లు లేక దుర్వాసన కొడుతున్నాయని మహిళలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే బాగు చేయాలన్నారు. రైతుల సమస్యలు తీరేవరకు సిపిఐ పోరాడుతుందన్నారు. సిపిఐ నాయకులు శేఖర్, వంశీ రైతులు పాల్గొన్నారు.

## సురవరం ప్రతాప్ రెడ్డి  జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి..

ఖిల్లా ఘనపురం మే 24 (విజన్ ఆంధ్ర ):తెలంగాణ వైతాళికులు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత సురవరం ప్రతాప్ రెడ్డి 130వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని బహుజన రైటర్ డాక్టర్ చింతకుంట కిరణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మే 28వ తేదీన దాచ సులోచనమ్మ ఏసీ కన్వెన్షన్ హాల్లో జరిగే సదస్సును జయప్రదం చేయాలని, ఆహ్వాన కరపత్రాలను ఆయన నివాసంలో ఆదివారం విడుదల చేశారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వ్యవసాయ శాఖ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి , డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు వి. ప్రకాష్  తదిత రులు పాల్గొంటారని అన్నారు. సందర్భంగా తెలంగాణ అస్తిత్వం, మన కల నిజం ,యంగ్ హార్ట్స్ మరియు లెట్ మీ ఫ్లై పుస్తకాల ఆవిష్కరణ ఉంటుందన్నారు. సాహితీవేత్తలు, విద్యావ ంతులు, మేధావులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.కరపత్రాల విడుదల కార్యక్రమంలో తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు డాక్టర్ కే. వీరయ్య, సాహితీవేత్తలు నాగవరం బలరాం తదితరులు పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి



# అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు పూర్తి చేయాలి

● అదనపు కలెక్టర్ నర్సింగరావు



గద్వాల మే 24 (విజన్ ఆంధ్ర) జిల్లాలోని వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలతో పంటలు తడవకుండా కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉ పముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాదు నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పలువురు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక (మహిళా సంక్షేమ కార్యక్రమాలు) అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పది రోజుల్లోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని తెలిపారు.రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు.గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ నర్సింగరావు వీసీ అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద కూడా రైతులు వేచి ఉండే పరిస్థితులు ఉ ండకూడదన్నారు. మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శంకర్, డిఎస్పి మొగిలయ్య, పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, డీఏవో వీరప్ప, డిఆర్డిఓ ముషాహిదా బేగం, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ సంఘం ప్రతినిధులు రామలింగేశ్వర్ కామ్లే, తదితరులు పాల్గొన్నారు.

# క్లాస్‌మేట్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన - ధరూర్ జెడ్పి హైస్కూల్ పుర్వ విద్యార్థులు



అయిజ మే 24(విజన్ ఆంధ్ర) తమతో పాటు చదువుకున్న క్లాస్‌మెంట్ కుటుంబానికి ఆదుకున్నారు.జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-2009 బ్యాచ్‌కు చెందిన రమేష్ గత నెలలో 15వ తేదీన బెంగుళూరు నుంచి తన స్వగ్రామం అయిన అయిజ మండలం ఉ ప్పల్ గ్రామానికి వస్తు రైలు ప్రమాదంలో మృతిచెందాడు. ఇంటి పెద్దదిక్కుగా ఉన్న రమేశ్ చనిపోవడంతో ఆయన భార్య,ఒక కుమార్తె,ఇద్దరు అబ్బాయిలు ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన క్లాస్‌మేట్స్ తమ వంతు సాయంగా తోటి విద్యార్థుల నుంచి సేకరించిన రూ. 51 వేలను బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో 10వ తరగతి క్లాస్ మెంట్స్ అల్వాలపాడు దాసు,ధరూర్ రవి,డాక్టర్ తిమ్మప్ప,గోవర్ధన్,మహేష్, నర్సింహులు, పాగుంట శ్రీను,జయరాజ్, శ్రీనివాస్ మహరాజ్,సంజీవ్, తిరుమల్,వీరేష్,కుటుంబ సభ్యులు ఉన్నారు.

# వాల్మీకి మహర్షి ప్రతిభ పురస్కారాల అందజేత

– మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు



గద్వాల మే 24 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నల్లకుంట కాలనీలోనీ వాల్మీకి భవన్ నందు జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పదవ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన వాల్మీకి విద్యార్థుల నగదు ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవానికి వాల్మీకి నాయకులతో కలిసి,బాసు శ్యామల హాజరై, బహుమతులను ప్రధానం చేసి, విద్యార్థిని విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అంతక ముందు శ్రీ వాల్మీకి చిత్రపటానికి పూల మాలవేసి, నివాళు లు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి కమిటీ సభ్యులు, ఉద్యోగ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్‌కు సన్మానం



చిన్నంబావి, మే 24: (విజన్‌ఆంధ్ర ప్రతినిధి) తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ గడ్డం శ్రీనివాస్‌ను ఆదివారం వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్‌లో గ్రామస్థులు, పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. పదవి దక్కిన తర్వాత తొలిసారి స్వగ్రామానికి వచ్చిన ఆయనకు స్థానికులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు డాక్టర్ గడ్డం తిరుపతిరావు, కేతపాగ లక్ష్మయ్య, మూలే రామకృష్ణ ఆయనను శాలువాతో సన్మానించారు.?ఈ సందర్భంగా డాక్టర్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఏఐసీసీ, టీపీసీసీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీహరి, చంద్రశేఖర్, గణేష్, కృష్ణయ్య, గంగరాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు...



కొత్తకోట మే 24 (విజన్ ఆంధ్ర)ఆరుగాలం కష్టపడి వరి ధాన్యం పండిస్తే కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని చూస్తున్న రైతన్నకు మరోసారి గుండెఆగినట్లైందని మజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ అన్నారు. ఆదివారం మండలంలోని అమడాబాకుల గ్రామ శివారులో తడిసిప ధానాన్ని ఆయన తో పాటో పలువురు బీఆర్ఎస్ నాయకులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో రైతులకు రైతు భరోసా వెయ్యదు రైతులకు నాణ్యమైన కరెంటు ఇవ్వదు సకాలంలో యూరియా అందించదు అయినా అన్ని కష్టాలను దాటుకొని కష్టపడి పంటలు పండించి కోతలు కోసి నెల రోజుల దాటిన పంట కొనుగోలు చేయట్లేదని రాష్ట్ర ప్రభుత్వం పట్ల రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు రోజులు అయితే నార్లు పోసే సమయం వచ్చినట్టే, నాడు ముందే చెప్పిండు రాష్ట్ర సాధకుడు బాపు కేసీఆర్ గారు మోసపోతే గోస పడతారని చెప్పారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి విత్తనాల కోసం క్యూ లైన్లు,యూరియా కోసం క్యూ లైన్లు,నేడు గన్ని బ్యాగుల కోసం క్యూ లైన్లు,ఇప్పటికైనా ప్రజలు మారితే ప్రభుత్వం మారుతుందన్నారు. తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యకమ్రంలో కొత్తకోట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతలపల్లి బాబురెడ్డి గారు,4వ వార్డు కౌన్సిలర్ ఎరుకలీ తిరుపతయ్య,మాజీ కౌన్సిలర్ చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి, మంద ప్రశాంత్,రైతులు రాజిరెడ్డి,రాజు,సూరి, బాలకృష్ణన్న,మరియు పలువురు వ్యక్తులు రైతులు పాల్గొన్నారు...

# ఆర్ టీ సి బస్సు నిలుపుదల కోసం వనపర్తి డిపో మేనేజర్ కు వినతి

కొత్తకోట, మే 24(విజన్ ఆంధ్ర): కొత్తకోట పట్టణం లోని నాలుగో వార్డు ప్రజలు వనపర్తి వెళ్ళుటకు బిపిఆర్ కాలనీ ప్రజలు కొత్తకోట కు రావుటకు రవాణా సౌకర్యం లేనందున ఈ రెండిటిని దృష్టిలో ఉ ంచుకొని కౌన్సిలర్ తిరుపతయ్య అక్కడ ఆర్టీసీ బస్సు నిలుపుటకొరక వనపర్తి డిప్పో మేనేజర్ దేవేందర్ గౌడ్ కు వినతి పత్రం అందజ ేసిన నాలుగో వార్డు కౌన్సిలర్ తిరుపతయ్య ఐదవ వార్డు కౌన్సిలర్ ముంత మంజుల భర్త రామకృష్ణ యాదవ్ డిప్పో మేనేజర్ దేవేంద ర్ గౌడ్ సుముకంగా స్పందించి అక్కడ రిక్వెస్ట్ బస్సు స్టాప్ బోర్డు నూ ఏర్పాటు చెయ్యాల్సిందిగా సూచించి అక్కడ బస్సు నిలుపుట కొరకు వారి స్టాఫ్ కు తెలియజేశారు. మేము అడిగిన వెంబడే స్పందించి



అక్కడ బస్సు నిలుపుటకు ఒప్పుకున్నా డిప్పో మేనేజర్ దేవేందర్ కు ప్రత్యేకంగా నాలుగో వార్డు కాలనీ వాసుల తరపున నాలుగోశీ వార్డు కౌన్సిలర్ తిరుపతయ్య ఐదవ వార్డు కౌన్సిలర్ ముంత మంజుల భర్త రామకృష్ణ యాదవ్ ప్రత్యేక ధన్యవా దములు తెలిపారు.

# గాలి వర్షానికి నష్టపోయిన వారిని ఆదుకోవాలి

– సిపిఐ మండల కార్యదర్శి ఎం కురుమయ్య డిమాండ్



వీపనగండ్ల, మే 24 (విజన్ ఆంధ్ర) వీపనగండ్ల మండలం లో నిన్న గాలి వర్షానికి నష్టపోయిన పేదలు రైతులను ఆదుకోవాలని సిపిఐ అనుబంధ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వంక గోపాల్, సిపిఐ మండల కార్యదర్శి ఎం కురుమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బొల్లారం లో నిన్న రాత్రి గాలి వర్షానికి ఇండ్ల కప్పులు ఎగిరిపోయి నిరాశ్రయులైన ఎత్తం శివ, లక్ష్మి, కత్తి కుర్మయ్య, రామచంద్రయ్య కుటుంబాలను ఇండ్లను, ధాన్యం తడిసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కప్పులు పూర్తిగా ఎగిరిపోయి గోడలు మాత్రమే మిగిలాయని ఇండ్ల బాధితులు చెప్పుకోగా, వర్షానికి తడిసి ధాన్యం పాడైందని రైతులు తమ గోడును వెల్లబోసుకున్నారు. ప్రకృతి విపత్తు కింద ఇండ్ల కప్పులు కోల్పోయిన వారికి వెంటనే మరమ్మత్తుకు ఆర్థిక సహాయం అందించాలని, జూన్ 2న రెండో విడత కింద చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పక్కా ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాత్రి వర్షానికి ధాన్యం తడిసి ముద్దయిందని వెంటనే తరుగు లేకుండా ధాన్యం కొనాలన్నారు. లారీల కొరతతో ధాన్యం తరలింపులో జాప్యంతోనే రైతులకు నష్టం జరిగిందని అధికారులు అందుకు బాధ్యత వహించాలన్నారు. వార్డు సభ్యురాలు సుజాత, సీనియర్ నేతలు వేమన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నేత ఆర్థిక సాయం



చారకొండ,మే 24(విజన్ ఆంధ్ర)మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన వైద్యుడు సత్యనారాయణ అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత,వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరావు ఆదివారం సత్యనారాయణ భౌతికాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు.బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనుషజగపతి,ఉపసర్పంచ్ రియాజ్,మాజీ సర్పంచ్ బాలేమియా,నాయకులు తిరుపతయ్యచారి,బాలరాజు, సిరాజ్,శ్రీరాములు,కొండల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,ప్రశాంత్,సిద్దయ్య గౌడ్, సతీష్ యాదవ్, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన భాగవత సప్తహ కార్యక్రమం

నారాయణపేట, మే 24 (విజన్ ఆంధ్ర) నారాయణపేట పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో బెంగళూరుకు చెందిన స్వామి విద్యా సింధు మాధవ తీర్థులచే భాగవత సప్తహ కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. ఏడు రోజులపాటు ఉదయం సాయంత్రం స్వామీజీ భాగవత సప్త ఘటంలో శ్రీకృష్ణుడి లీలలు నరసింహ అవతారం గురించి సమగ్రంగా భక్తులకు వివరించారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని దైవ చింతన పెంపొందాలన్నారు భాగవత శ్రవణంతో మోక్షం లభిస్తుందన్నారు అధికమాసంలో భాగవత కార్యక్రమం వల్ల వెయ్యి రేట్లు పుణ్యకార్యం భక్తులకు లభిస్తుందన్నారు. జోషి రఘు ప్రేమాచారి రచించిన భాగవత పుస్తకాన్ని స్వామీజీ చేతుల మీదగా ఆవిష్కరింపజేశారు అనంతరం పుస్తకాలను భక్తులకు పంపిణీ చేశారు ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలతోపాటు విశేష అలంకరణలు భజన పల్లెకి సేవా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర సేవాసమితి సభ్యులు నరసింహ చారి అనిల్ దేశాయి రఘుప్రేమ శ్రీపాద సీతారామారావు అనిరుద్ రవీంద్ర చారి శేషు భరత్ నరసింహ శ్రీనివాస్ శక్తి పీఠం స్వామి శాంత ఆనంద. విద్వాన్లు విభావసు పురోహిత్ ప్రహల్లాద ధీరజ్ దీక్షిత్ శ్రీహరి భక్తులు పాల్గొన్నారు.



# పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మాజీ కౌన్సిలర్

● పదవ తరగతిలో ప్రతిభ సాధించిన విద్యార్థులకు నగదు తో పాటు సీల్డ్ లు అందజేసిన ● అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట,మే 24 (విజన్ ఆంధ్ర) సమాజంలో ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన కుటుంబాలకు తన వంతుగా సహకారం అందించాలని ఉద్దేశంతో అచ్చంపేట పట్టణానికి చెందిన అప్ప శివ జువెలరీ షాప్ యజమాని తాజా మాజీ కౌన్సిలర్ అప్ప శివ దంపతులు అండగా నిలుస్తున్నారు 10వ తరగతి లో ప్రతిభ సాధించిన పేద మధ్యతరగతి విద్యార్థులకు నగదు తో పాటు సీన్లు శనివారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విద్యార్థులకు అందజేశారు అచ్చంపేట పట్టణంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ ద్వితీయ తృతీయ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మొదటి బహుమతిగా 20వేల రూపాయలు రెండో బహుమతి 10000 రూపాయలు మూడో గోమతి 5000 రూపాయలు తోపాటు ప్రతిభ అవార్డులను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ అప్ప శివ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో విద్యార్థులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ నగదు తో పాటు ప్రతిపా అవార్డులను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలో ఎంతోమంది పేద కుటుంబాల చెందిన విద్యార్థులు చదువుకుంటున్నప్పటికీ వారు ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటుతను ఉన్న అలాంటి కుటుంబాలను ఆదుకునే వ్యక్తులు ముందుకు రావడం ఉదాహరణకు అపసివా జువెలరీ షాప్ యజమాని అప్ప శివ ఇలాంటి సహాయ సహకారాలు అందించడం చాలా కరుణించదగిన విషయమని ఎమ్మెల్యే అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు ప్రోత్సాహం లేక చాలామంది విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారికి ప్రోత్సాహం కలిగించి ప్రతిభ అవార్డులను అందజేయడం



గొప్ప విషయమని అన్నారు మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం కూడా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు 10వ తరగతిలో 400 మార్కులు పైగా సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ వార్డులను అందజేయడం జరిగింది గతంలో కూడా తాజా మాజీ కౌన్సిలర్ అప్ప శివ 103 పేద కుటుంబాల జంటలకు వివాహాలు జరిపించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు సమాజంలో ఆర్థికంగా సామాజికంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహకారం అందిస్తూ ముందుకు రావడం సమాజం గర్వించదగిన విషయమని అన్నారు ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ అప్ప శివ మాట్లాడుతూ సమాజంలో పేద మధ్యతరగతి కుటుంబాలకు తన వంతుగా సహకారం అందించి సమాజంలో ఒక మంచి పేరు సంపాదించడం నా ముఖ్య ఉద్దేశం అని అన్నారు మన ముందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ధాన్యం తడిసిపోయి దిక్కుతోచని స్థితిలో రైతన్న

● ప్రైవేటు ప్రారంభోత్సవాల్లో తీరికలేని ఎమ్మెల్యే ● బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ

ఖిల్లా ఘనపురం మే 24 (విజన్ ఆంధ్ర ): అకాల వర్షాలకు వరి ధాన్యం, మక్కలు తడిసిపోయాయని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దాన్యం కొనుగోలు చేయాలని వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు బి నారాయణ డిమాండ్ చేశారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్ ను బిజెపి కమిటీ బృందం ఆధ్వర్యంలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ధాన్యం తడిసిపోయిందని ఆయన ఆరోపించారు. రైతులు కొనుగోలు కేంద్రానికి దాన్యం తీసుకొచ్చి నెల రోజులు దాటిన తూకాలు చేయకపోవడంతో, మరో పక్క తూకాలు చేసిన బస్తాలను మిల్లులకు తరలించకపోవడంతో అకాల వర్షానికి దాన్యం తడిసిపోయిందని ప్రభుత్వమే బాధ్యత వహించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యలను పట్టించుకోకుండా నాయకులు విలాసవంతాలు గడుపుతున్నారని ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని ఆయన ఆరోపించారు. రైతులు వర్షంలో కష్టాలు పడుతుంటే నాయకులు సంబరాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. తడిసిన ప్రతి ధాన్యపు గించాను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అనర్హత కలిగిన కాంట్రాక్టర్లకు రవాణా బాధ్యతలకు అప్పగించడం వల్ల రైతులకు ఈ దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు.రెండు లక్షల రుణమాఫీ, రైతులకు రైతు కూలీలకు, కౌలు రైతులకు రైతు భరోసా పేరిట రైతన్నల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మెఘా రెడ్డి కి రైతన్నల వ్యవస్థ కనబడడం లేదనీ ప్రశ్నించారు.నియోజకవర్గంలో కళ్ళు మూసుకొని తిరుగుతున్నారా అర్థం కావడం లేదని ఒక చిన్న పాన్ డబ్బా ను కూడా హంగామా తో ప్రారంభిస్తున్న మెగా రెడ్డి రైతన్నల గోడు కనబడడం లేదానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంబంధించిన ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే వనపర్తి



నియోజకవర్గంలో ఎన్ని కొనుగోలు కేంద్రాలు సందర్శించి రైతులకు భరోసా ఇచ్చాడనీ ప్రశ్నించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదని వనపర్తి నియోజకవర్గంలో ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటున్న ఎమ్మెల్యే, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ పాలన చేతకాకపోతే రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సవాల్ విసిరారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిలు పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ వారణాసి కల్పన కోశాధికారి బండారు కుమారస్వామి ఉపాధ్యక్షులు కొత్తకాపు శివారెడ్డి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ సీనియర్ నాయకులు గుంటి శివ ద్వారపోగు సుబ్రహ్మణ్యం బొయ్యేళ్ళ రాము లక్ష్మీకాంతరెడ్డి చిన్నయ్య యాదవ్ సత్యనారాయణ రావు మండ్ల రాజు తిరుపతి యాదవ్ చిన్న రాయుడు నక్క మహేష్ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం తరలించడానికి లారీల కొరత లేకుండా చూడాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి రూరల్ మే 24(విజన్ ఆంధ్ర ): వరి ధాన్యం తరలించడానికి లారీల కొరత లేకుండా చూడాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు.ఆదివారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి పెద్దగూడెంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్ ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది, ఇంకా ఎంత ధాన్యం మిగిలి ఉంది అనే వివరాలను పరిశీలించారు. ఇంకా 11 వేల బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉ ందని కొనుగోలు కేంద్రం ఇంచార్జి బదులిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ వర్షం కారణంగా రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరి ధాన్యం తరలించడానికి లారీల కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి వేగంగా కేటాయించిన మిల్లు లేదా గోడౌన్ కు తరలించాలని సూచించారు. ఆకస్మిక వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. తడిసిన ధాన్యం విషయంలో నిబంధనల ప్రకారం రైతులకు నష్టం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అకాల వర్షాల వల్ల రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.పౌరసరఫరాల అధికారులు, రెవెన్యూ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## అక్రమ పశువుల రవాణాకు అడ్డుకట్ట: మక్తల్ సీఐ రామ్ లాల్



మక్తల్, మే 24 ( విజన్ ఆంధ్ర )బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణాను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు. ఆదివారం మక్తల్ మండల కేంద్రంలో నిర్వహించే వారాంతపు పశువుల సంతను మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంతలో విక్రయానికి తీసుకువచ్చిన పశువులు, వాటి రవాణా విధానాలు, సంబంధిత పత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ రామ్ లాల్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ నేపథ్యంలో గోవులు, ఆవు దూడలు మరియు ఇతర పశువుల అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంత ప్రాంగణంలో పోలీసు బందోబస్తును పెంచడంతో పాటు అనుమానాస్పద వాహనాలపై నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పశువుల రవాణా సమయంలో తప్పని సరిగా వెటర్నరీ డాక్టర్ల ధృవీకరణ పత్రాలు, రవాణా అనుమ తులు మరియు సంబంధిత పత్రాలు వెంట ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి పశువులను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పశువుల సంతలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్తంగా పనిచే స్తున్నారని తెలిపారు.ప్రజలు, వ్యాపారులు చట్టాలను గౌరవిస్తూ అధికారులకు సహకరించాలని, ఎక్కడైనా అక్రమ పశువుల రవాణా గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సీఐ రామ్ లాల్ కోరారు.

## అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.




నారాయణపేట ప్రతినిధి, మే 24 (విజన్ ఆంధ్ర) జిల్లాలోని వరి ధాన్యం కేంద్రాల వద్ద అకాల వర్షాలతో పంటలు తడవకుండా కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు.ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉ పముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాదు నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పలువురు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించే ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక (మహిళా సంక్షేమ కార్యక్రమాలు) అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పది రోజుల్లోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు.స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయనంతగా ఈ సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్రంలోని రైతుల నుంచి కొనుగోలు చేయడమే కాక వారికి రూ.45 వేల కోట్లకు పైగా డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంటల అవశేషాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితం కావడమే కాక నేల సారవంతత కోల్పోతుందని దీనిపై అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత రైతులకు అవగాహన కలిగించాలన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి నిర్వహించే మహిళా సంక్షేమ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి హాజరయ్యారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కూడా రైతులు వేచి ఉండే పరిస్థితులు ఉండకూడదన్నారు. మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి ఎం సివిల్ సప్లయ్ సైదులు, డి డబ్ల్యూ రాజేందర్ గౌడ్, డీ ఏ వో జాన్ సుధాకర్, సివిల్ సప్లై అధికారి బాల్ రాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన షూటింగ్ బాల్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



మక్తల్, మే 24 ( విజన్ ఆంధ్ర )తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్యఆదేశాల మేరకు, రాష్ట్ర ఉ పాధ్యక్షుడు బి. గోపాలం పరిశీలకుడిగా విచ్చేసి ఆయన ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఎన్నికలకు, ఎన్నికల అధికారిగా మక్తల్ సీనియర్ అడ్వకేట్ సూర్య ప్రకాష్ ఎన్నికలను నిర్వహించగా, సమావేశానికి హాజరైన 42 మంది సభ్యులు జిల్లా నూతన బాడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ కలాల్ మణికంఠ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బి .గోపాలం, ఉపాధ్యక్షులుగా జి. శివకుమార్, విష్ణువర్ధన్ పిడి, బి .నరేష్ గౌడ్, డి .మీనా కుమారి పి ఈ టి, కోస్గి విష్ణువర్ధన్ రెడ్డి, గుడిసె నరసింహ, సంయుక్త కార్యదర్శులుగా రామ్మోహన్ గౌడ్, జి .బాల్రెడ్డి, రేణుక పిడి, పరశురాం, బాలు అంబిక,కావలి ప్రవీణ్, జాజాపూర్ కృష్ణ, వెంకటేష్. కోశాధికారిగా శివప్రసాద్, నిర్వహణ కార్యదర్శిగా ఎస్. రమేష్ కుమార్ పి ఈ టి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా డి. సమరసింహారెడ్డి,బి. దామోదర్ పీఈటి, చంద్రకళ పి ఈ టి, ఏ. లక్ష్మీనారాయణ, నీలి గిరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అబ్జర్వర్ బి.గోపాలం, ఎన్నికల అధికారి సూర్యప్రకాష్ అడ్వకేట్, ఎన్నికైన నూతన బాడీ ద్వారా ప్రమాణం చేయించి ,వారిని అభినందించి, ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ గత 2002 నుండి ఈనాటి వరకు మన నారాయణపేట జిల్లా నుండి బాల బాలికలు రాష్ట్రస్థాయిలో 364 మంది, 86 మంది జాతీయస్థాయిలో, నలుగురు అంతర్జాతీయ స్థాయిలో, షూటింగ్ బాల్ క్రీడల్లో ఆడారని, జాతీయస్థాయిలో 14 గోల్డ్ మెడల్స్ ,16 సిల్వర్ మెడల్స్, 12 బ్రాంజ్ మెడల్స్ సాధించారని బి గోపాలం తెలిపారు. నూతన అధ్యక్షుడు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం రావడం చాలా సంతోషకరమైన విషయమని, క్రీడల వలన మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, సమాజంలో గౌరవం, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని, గ్రామీణ ప్రాంతాలలోని స్టామినా కలిగిన క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడలకు పంపిస్తామని ఆయన తెలిపారు.

# సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టవద్దు

## నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ప్రతినిధి, మే 24 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం , ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆదివారం ఒక ప్రకటనలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ హెచ్చరించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాద్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24 గంటలపాటు పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

## ఊట్కూర్ ప్రభావిత గ్రామపోరాట కమిటీఏర్పాటు.



ఊట్కూర్, మే 24( విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా జీవో69మక్తల్-నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా ఊట్కూర్ పెద్ద చెరువు సామర్థ్యాన్ని పెంచడంతో ప్రభావిత గ్రామాల సమస్యల పరిష్కారం, నష్టపరిహారంసాధన ప్రభావితగ్రామపోరాటకమిటీని ఊట్కూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం ఏర్పాటు చేసి కమిటీ ఎన్నుకున్నారు. ఊట్కూర్ ప్రభావిత గ్రామ పోరాట కమిటీ కమిటీ గౌరవ అధ్యక్షుడిగాఎం. శేషప్ప, అధ్యక్షుడిగా ఎం. భాస్కర్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గడ్డం మన్సూర్, డి. హన్మంతు, ప్రధాన కార్యదర్శిగా డి. అరవింద్ కుమార్ కార్యదర్శులుగా కె. శివరెడ్డి , రమేష్, హన్మంతు , ఆర్. రమేష్, కన్వీనర్లుగా భరత్ కుమార్ ఆర్. నంద్ కుమార్, తోపాటు పలువురు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బాల్ రెడ్డి, నాయకులు ఆశప్ప కొండన్ గోపాల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు.. ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం:

– అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్



వనపర్తి మే 24 (విజన్ ఆంధ్ర బ్యూరో):అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యం విషయంలో నిబంధనల ప్రకారం రైతులకు నష్టం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ఆదేశించారు. శనివారం కురిసిన అకాల వర్షం కారణంగా వనపర్తి మండలంలోని పలు వరి కొనుగోలు కేంద్రాలు ప్రభావితమైన నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆదివారం వనపర్తి మండల పరిధిలోని కడుకుంట్ల, పెద్దగూడెం గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించి, క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. కొనుగోలు కేంద్రాల్లో వర్షపు నీరు చేరి తడిసిపోయిన ధాన్యం కుప్పలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షం కారణంగా రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం మరింత తడవకుండా తగినన్ని టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలన్నారు. వర్ష సూచన ఉన్నందున కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, తడిసిన ధాన్యం విషయంలో నిబంధనల ప్రకారం రైతులకు నష్టం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రైతులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అకాల వర్షాల వల్ల రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, ఐకేపి, సొసైటీ నిర్వాహకులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సుకు సైనికుల్లా పని చేయాలి




నారాయణపేట, మే 24( విజన్ ఆంధ్ర) సమాజంలోని పేదల అభివృద్ధికి సైనికుల్లా పని చేయాలని సాటి మానవులకు తమవంతు సేవాలు అందించినప్పుడే మానవ జన్మకు సార్థకమని నిరు పేద ప్రజలకు లయన్స్ క్లబ్ అందిస్తూన్న సేవాలు అభినంద నీయమని మార్కెట్ కమిటీ చేర్మెన్ సదా శివ రెడ్డి లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ అన్నారు 2026సంవత్సరంలో లయన్స్ క్లబ్ తొలి మహిళా అధ్యక్షురాలుగ ఎన్నికైన సరిత బట్టడ్ ఆధ్వర్యంలో చాల పలు సేవా కార్యక్రమాలు చేయడంతో ప్రత్యేకంగా ఆమెను అభినందించారు అంతకుముందు శిభిరంతోపాటు స్కానింగ్ ను ప్రారంభించారు ఆదివారం పట్టణంలోని య శోద హాస్పిటల్ లొ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ రేడియలాజిస్ట్ డాక్టర్ రవీందర్ లకావత్ పర్య వేక్షణలొ నిర్వహించిన ఉచిత రేడియాలాజీ అల్ట్రా సౌండ్ స్కానింగ్ హెల్త్ శిభిరంలో 350మంది పాల్గొన్నారు వీరికి రేడియాలాజీ అల్ట్రాసౌండ్ స్కానింగ్ తోపాటు ఈసిజీ ఎక్స్ రె రక్త పరీక్షలు నిర్వహించి ఉ చితంగా మందులు పంపిణి చేసి శిభిరంలొ పాల్గొన్న వారికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత బట్టడ్ రవిగౌడ్ జనార్ధన్ కోశాధికారి రాధ సదా నంద్ చారి ఆత్మ రాం ఏడికే బీంచందర్ గౌడ్ శ్రీనివాస్ లాహోటి చిట్టెం మాధవ రెడ్డి బాలాజీ కాంబ్లె కృష్ణ మార్తి ఎల్లేరి సత్యనారాయణ సురేందర్ చారి యశోద ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.